ప్రజాశక్తి

మంగళవారం 18 మార్చి 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రశాంతంగా 'పది' పరీక్షలు ప్రారంభం

2లో

నేడు మేదరమెట్లకు జగన్..

ప్రజాశక్తి-మేదరమెట్ల

వైసిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మంగళవారం మేదరమెట్లకు రానున్నారు. వైసిపి పార్లమెంటరీ నేత, రాజ్యసభ సభ్యులు వైవి.సుబ్బారెడ్డి తల్లి యర్రం పిచ్చమ్మ(85) సోమవారం అనారోగ్యంతో ఒంగోలులోని నివాసంలో మృతిచెందారు. ఆమె అంత్యక్రియలు మంగళవారం మేదరమెట్లలో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో యర్రం పిచ్చమ్మకు నివాళులర్పించేందుకు జగన్ మేదరమెట్లకు రానున్నారు. మంగళవారం ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి బాపట్ల జిల్లా, మేదరమెట్ల చేరుకుంటారు. సుబ్బారెడ్డి నివాసానికి చేరుకుని ఆయన తల్లి యర్రం పిచ్చమ్మకు నివాళులర్పిస్తారు. వైవి కుటుంబసభ్యులను పరామర్శించిన అనంతరం అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు తాడేపల్లి చేరుకుంటారు.

భూ చిక్కులకు పరిష్కారం దొరికేనా.?

- రెండో విడత రీసర్వేలోనూ అవే వివాదాలు
- నివేదికలు తహశీల్దార్లకు చేరుస్తున్న సర్వేయర్లు
- ఆన్‌లైన్, వారసత్వ హక్కుల కోసం తిరుగుతున్న జనం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన మొదటి రీసర్వే పరిష్కారం చూపలేదు. వివాదాలు పరిష్కారం కాకపోగా ఇంకా పెరిగాయి. గత ప్రభుత్వ హయాంలో చేసిన రీసర్వే భూవివాదాలకు చెక్ పెడుతుందని భావించారు. అనుకున్నది జరగలేదు. దీనిపై అనేక విమర్శలు వచ్చాయి. తర్వాత ల్యాండ్ టైట్లింగ్ యాక్టు వివాదాస్పదంగా మారింది. మరో వైపు పాసుపుస్తకాలపై అప్పటి సిఎం జగన్ బొమ్మలు వేయడం కూడా రాజకీయ దుమారానికి కారణాలుగా మారాయి. ఏదేమైనా రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ రీసర్వే చేపట్టింది. సర్వేయర్లు గ్రామాల్లో భూములపై సర్వే చేపట్టారు. ఇదొక ప్రహసనంగా సాగుతోంది. ఈ సర్వేలోనైనా భూ చిక్కులు పరిష్కారం అవుతాయా? అంటే గ్రామాల్లో భూ యజమానుల సహకారంపైనే ఆధారపడి ఉంది. వివాదాస్పదంగా ఉన్న భూముల విషయంలో రెవెన్యూ యంత్రాంగం కూడా చొరవ చూపాలి. రెండు గ్రూపులనూ పిలిచి కొలతలు నిర్వహించి పక్కాగా రికార్డులు తయారుచేయాలి. అప్పుడే భూవివాదాలకు చెక్‌పెట్టగలం. ఈ ప్రక్రియ ఎంతమేరకు సాగుతుందనేదీ స్పష్టత లేదు. ఇప్పటికీ తమ భూములను ఆన్‌లైన్‌లో ఎక్కించుకోవాలని, తన తండ్రి పేరుతో ఉన్న భూములను కొడుకులు తమ పేర్లపైకి మార్పించుకోవడానికి, కొలతలు తగ్గాయని, హద్దులు మారాయని ఇలా అనేక సమస్యలతో సచివాలయాలకు వస్తున్నారు. విఆర్ఒలు నిత్యం భూసంబంధిత అర్జీలు తీసుకుంటూనే ఉన్నారు. మరో వైపు గ్రామాల్లో రీసర్వే చేస్తున్నారు. అన్ని సమస్యలూ ఈ రీసర్వేలోనే తేలేలా కనిపించడం లేదు. ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లోనూ 16 వేల అర్జీలు అందాయి. రీసర్వేలో తప్పిదాలపైనా అప్పట్లో 8 వేలకు పైగా అర్జీలు వచ్చాయి. వీటిల్లో 20 శాతం కూడా పరిష్కారం కాలేదు. మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రీసర్వే చేపట్టింది. గతంలో చేసిన తప్పిదాలను ఎంతమేరకు పరిష్కారం చేస్తారన్నదే ప్రశ్న. గత సర్వేలో ఒక సర్వే నెంబరులో ఎంతమంది హక్కుదారులుంటే అందరి పేర్లూ ప్రతి హక్కుదారుని పాసుపుస్తకంలో నమోదు చేశారు. దీని వల్ల పేచీలు మరింత పెరిగాయి. ఎవరి పాసుపుస్తకంలో వారిపేరు ఎదుట ఎంత విస్తీర్ణం ఉందో నమోదు చేస్తే సరిపోతుంది. అలా జరగకుండా ఒక రైతు పాసుపుస్తకంలో ఆ సర్వే నెంబరులో ఉన్న హక్కుదారుల పేర్లు అన్నీ చాంతాడులా ▶ 2లో

అమృతమూర్తికి అశ్రునివాళి

కనిపించని దైవం ఈశ్వరుడైతే ... కనిపించే దైవం " అమ్మ "

మాకు జన్మనిచ్చిన అమ్మే మా ప్రత్యక్ష దైవం

మా జీవితాలకు బంగారు బాటలు వేసిన మా తల్లిగారు

కీ॥శే॥ శ్రీమతి యర్రం పిచ్చమ్మ గారు

(W/o స్వర్గీయ యర్రం చిన్న పోలిరెడ్డి గారు)

తేది : 17-03-2025 సోమవారం స్వర్గస్తులైనారు.

వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని

భగవంతుని ప్రార్థిస్తూ ....శోకతప్త హృదయాలతో ....

కీ॥శే॥ శ్రీమతి యర్రం పిచ్చమ్మ గారు

మరణం : 17-03-2025

కుమారులు :

వై.వి.సుబ్బారెడ్డి, రాజ్యసభ సభ్యులు

వై.వి.భద్రారెడ్డి, వై.హనుమారెడ్డి

మరియు కుటుంబసభ్యులు

అంతిమయాత్ర : తేది : 18-03-2025 ఉదయం 10 గం.లకు

బాపట్ల జిల్లా మేదరమెట్ల లో జరుగను. కావున తెలియజేయడమైనది.

ప్రభుత్వ లక్ష్యాలు చేరుకోవడానికి చిత్తశుద్ధితో పనిచేయాలి..

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రగతిలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. సీఎంతో జిల్లా కలెక్టర్ల రెండో సమీక్షలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై జిల్లా అధికారులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వ ప్రామాణికలను పరిగణనలోకి తీసుకుని అధికారులు పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. అభివద్ధి, ప్రజల సంక్షేమం ప్రామాణికంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో, చురుకుగా పనిచేస్తుందని, ఆ దిశగా అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. విద్యాశాఖ, రోడ్లు భవనాలు, ఐటిఐ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మునిసిపాలిటీలలో చెత్త నిర్వహణ, వైద్యవిధాన పరిషత్ శాఖల పనితీరు సరిగా లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో సంబంధిత శాఖలు వెనుకబాటుపై ఆయన ఆరా తీశారు. అధికారుల పనితీరు మార్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థుల ఆధార్ నవీకరణ ప్రక్రియ జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు. ఆధార్ నవీకరణ ప్రక్రియ వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఏరియా వైద్యశాలల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. కుక్కల ఉత్పత్తిని నియంత్రించేలా వ్యాక్సినేషన్ ప్రక్రియ సమర్ధంగా చేపట్టాలన్నారు. కుక్కలను హింసించడం వంటివి చేస్తే సహించేది లేదన్నారు. మంచం పట్టిన వ్యాధిగ్రస్తుల పింఛన్ లబ్ధిదారుల విచారణ త్వరగా పూర్తి చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో మాదకద్రవ్యాల విక్రయాలు జరుగుతున్నట్లు ఆరోపణ వస్తున్నాయని, సమగ్ర విచారణ చేసి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి-కొండపి

కొండపిలోని ప్రభుత్వ పాఠశాల, అంబేద్కర్ గురుకుల పాఠశాల, చాణఖ్య కాలేజీలలో పదో తరగతి పరీక్షా కేంద్రాలను కొండపి సీఐ సోమశేఖర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా సెంటర్లలోని ప్రధానోపాధ్యాయులతో మాట్లాడారు.

532 మంది పరీక్షకు హాజరు

కొండపిలోని మూడు కేంద్రాలలో పదో తరగతి పరీక్షలకు సోమవారం 539 మంది హాజరు కావల్సి ఉండగా 532 మంది హాజరైనట్లు ఎంఈవో రామారావు తెలిపారు. సీసీ కెమెరాల పరివేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రాల్లోకి మొబైల్స్, ఎలక్ట్రికల్ వాచీలు అనుమతించడం లేదన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మినరల్ వాటర్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, ప్రతి సెంటర్లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామని తెలిపారు.

శింగరాయకొండ: శింగరాయకొండలో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షా కేంద్రాలను తహశీల్దార్ టి.రవి, ఎస్ఐ బి,మహేంద్ర పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ముండ్లమూరు: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 465 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన ముండ్లమూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆ రెండు కేంద్రాలలో మొత్తం 472 మంది విద్యార్థులకు గాను 465 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ఏడుగురు హాజరు కాలేదని అధికారులు తెలిపారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు

కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే అర్జీలపై సంబందిత శాఖల అధికారులు ప్రత్యేక దష్టి సారించి.. సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం నిర్వహించిన 'మీ కోసం' కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'మీ కోసం' కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు సహేతుక, శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తుండటంతో ప్రతి ఒక్క అర్జీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్ధవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని దిశానిర్దేశం చేశారు. వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని ఆదేశించారు. అధికారులు ప్రతి రోజూ లాగిన్ అయ్యి ఆన్‌లైన్‌లో వచ్చిన వినతులను చూడాలని చెప్పారు. సాంకేతిక సమస్యలతో క్షేత్ర స్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ బి.చినఓబులేసు, డిప్యూటీ కలెక్టర్లు జాన్సన్, పార్థసారథి, వరకుమార్, విజయజ్యోతి, కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

భూ చిక్కులకు పరిష్కారం దొరికేనా.?

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చారు. ఇది సరైంది కాదని రైతులు అభ్యంతరాలు చెప్పినా అధికారులు వినలేదు. ఇప్పుడు ఆ జాబితాను తీసేయాలి. అలా చేస్తారా? లేదా? అన్నదీ తేలాలి. ఒక గ్రామంలో రీ సర్వే చేపట్టినప్పుడు ఎవరి ఆధీనంలో ఉంది? ఇప్పుడు వాళ్లు బతికే ఉన్నారా? లేకపోతే వెంటనే వారసులకు మార్చడం వంటివి జరగాలి. అయితే అలా జరగడం లేదు. అర్జీలు పెట్టుకోవాలి. మళ్లీ విఆర్ఒ నుంచీ తహశీల్దారుకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. గ్రామంలోనే ఒక భూ హక్కుదారుడికి ఏం కావాలంటే అది ఈ రీసర్వేలోనే చేసేలా చూడాలంటున్నారు. ప్రస్తుతం సర్వేయర్లు భూముల వివరాలు తీసుకొని ఎంత విస్తీర్ణం ఎవరి పేరుతో ఉంది? సబ్‌డివిజన్ జరిగిందా? లేదా? జాయింట్ మీద ఉందా? భాగాలు పంచుకున్నారా? లేదా? భూమి స్వభావం ఇలా వివరాలను సేకరించి తహశీల్దార్లకు నివేదిస్తున్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా రికార్డులు తయారు చేయాల్సిన కర్తవ్యం ఇప్పుడు తహశీల్దార్లపైనే ఉంది. మరోవైపు అసైన్ భూములు, ప్రభుత్వ భూముల కబ్జాలు జరిగిపోయాయి. వాటిల్లో వెంచర్లు వేశారు. కొందరు రెవెన్యూ అధికారుల తప్పిదాలతో ఆన్‌లైన్ మోసాలు జరిగాయి. అర్ధవీడు మండలంలో పేదలకు ఇచ్చిన అసైన్ భూములను హైదరాబాద్ కంపెనీకి రిజిస్టర్ చేసినా అధికారులు పట్టించుకోలేదు. వైపాలెంలో ఆర్అండ్‌బీ స్థలాన్నే తహశీల్దార్ ఒక వ్యక్తికి రిజిస్టర్ అయ్యేలా సహకరించి సస్పన్షన్ వేటుకు గురయ్యారు. బాగా ధరలున్న ప్రాంతాల్లోని భూసమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ సిబ్బంది కూడా ఉత్సాహంగా లేరు. ఒంగోలులో భూకుంభకోణాల విచారణ కూడా నిలిచిపోయింది. రీసర్వేలో ఎంత మేరకు భూ రికార్డులను ఎవరికీ ఇబ్బందిలేకుండా తయారుచేస్తారనేదీ చూడాలి.

గ్రామ పంచాయితీ కార్యాలయం, కూచిపూడి
టెండరు నోటీసు

ఆర్ఓసి నెం. 04/2025 **తేది:- 13-03-2025**

బాపట్లజిల్లా, అమర్తలూరు మండలం, కూచిపూడి గ్రామపంచాయతీలోని ఈ దిగువ తెలిపిన షెడ్యూలులో చూపిన సామాన్ల సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసులకు సీల్డు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 24-3-2025 తేదీ మధ్యాహ్నం 3-00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించి రశీదు పొంది దాన్ని టెండరుకు జతపర్చవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణం తెలుపకనే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారం కలదు. ఇతర వివరాలకు కార్యాలయం పనివేళలందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం.	వివరాలు	ధరావత్తు
1	2025-26 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు ప్రజారోగ్య సామాన్లు సప్లయ్ చేయుట	100-00
2.	2025-26 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు మంచినీటి చేతిపంపు విడిభాగాలు సప్లయ్ చేయుట	100-00
3.	2025-26 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామాన్లు సరఫరా చేయుట	100-00
4.	2025-26 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు స్టేషనరీ సామాన్లు సప్లయ్ చేయుట	100-00
5.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై స్వీపరు పోస్టులు (5) మనుషులు నిర్వహణ కొరకు	100-00
6.	2025-26 సం॥నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రిషియన్ పో8స్టు (1) మనిషి నిర్వహణకు ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు	100-00
7.	గ్రామపంచాయతీలో అవసరమైన ప్రదేశాలలో సిమెంటు బల్లలు ఏర్పాటు చేయుట	100-00

సం॥ బి.తిరుమలరావు,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, కూచిపూడి

CHANGE OF NAME

I, YALAGALA ANANATALAKSHMI (old Name), W/o. **YALAGALA VEERA NARAYANA**, resident of D.No: 1-51, Kommavaram, Edara, Mundlamuru, Prakasham-523265, A.P. I have changed my name as **YALAGALA ANANTHA LAKSHMI**(new name),W/o.**YALAGALA VEERA NARAYANA**, Hereafter,my name is known as **YALAGALA ANANTHA LAKSHMI (new name), W/o.YALAGALA VEERA NARAYANA.**

In The Court of the Principal Senior Civil Judge, Bapatla.

HMOP No. 101/2024.

Between:
Karpurapu @ Simhadri Nandini Devi W/o. Karpurapu Vishwanadh D/o. Simhadri Venkateswarlu R/o. Door No.2-3-5/2, 8th ward, Upparapalem, Bapatla town & Mandal, Bapatla Dist ...Petitioner

V/s

Karpurapu Viswanath S/oKarpurapu, Sarinivasarao @ Babu, R/oUpparapalem, Bapatla town & Mandal, Bapatla Dist ...... Respondant.

పై నెంబర్ గల Petition లో Petitioner మీ పై Hindu Marrage Act 1955 ప్రకారం Petition ను దాఖలు చేయగా గౌరవ శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం తేది: 16-4-2025 కు వాయిదావేసియున్నారు. సదరు ఈ విషయంలో మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల పైన తెలిపిన కోర్టు నందు ది.16-4-2025 ఉదయం10:30 కు కోర్టువారి ఎదుట స్వయంగా గాని లేదా మీ లాయరు గారి ద్వారా గాని హజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీపై పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 16-4-2025.

ఇట్లు
పిటిషనర్ తరపు న్యాయవాది
K.Siva Rama Krishna
M.com, LLB,
Advocate, Bapatla.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 558/2023

షేక్ ఖాజా వలి .. వాది
వర్సస్
బంగారు కనక రత్నచారి .. ప్రతివాది

టు,
ప్రతివాది చిరునామా
ప్రతివాది) బంగారు కనక రత్నచారి
తండ్రి విశ్వరూప చారి,
వయసు సుమారు 27 సంవత్సరాలు,
హిందూ, ప్రైవేటు ఉద్యోగి,
నివాసం ఇంటి నం. 5-12-118/54బి,
షాజ్ నగర్, గిద్దలూరు టౌన్, పోస్ట్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పైకోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 25వ తేదీ ఏప్రిల్ నెల 2025 సం: లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేని చో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 16-03-2025 **ఇట్లు**
శ్రీ షేక్ యాసిన్ బాషా,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9346513649

మహారాజ శ్రీ ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S.No.28/2024

బల్చా సురేష్ బాబు @ సురేష్ ....పిటీషనర్
మరియు
నక్కా ప్రసూన వగైరాలు .....రెస్పాండెంట్స్

To
D3): Mogalu Mahabub Beg,
Son of Abdul Ajig Beg, Muslim,
Aged 68 years, R/o Door No.21-30-526,
2 lane Kammapalem, Ongole

పై కేసు వాది, 3వ ప్రతివాదివైన నీమీద మరో ఇద్దరు మీద డిక్లరేషన్ మరియు కాన్సీక్వెన్షియల్ పర్మనెంట్ ఇంజక్షన్ మరిఇతర రిలీఫ్ లు అడుగుచూ దావా దాఖలు చేశాడు. సదరు. దావాతో పాటుగా దావా షెడ్యూలు ఆస్తి అమ్మకుండా వుండుటకొరకు టెంపరరీ 'ఇంజక్షన్ పిటీషన్ LA.No.173/2024 దాఖలు చేయగా కోర్టువారు టెంపరరీ ఇంజక్షన్ వుత్తర్వులు ఇచ్చారు. సదరు దావా మరియు IAలో 1 మరియు 2 ప్రతివాదులకి నోటీసులు జారీ అయ్యి లాయరుగారిని నియమించుకున్నారు. 3వ ప్రతివాదివైన మీకు నోటీసు నిమిత్తం దావా మరియు IAలో అనేక పర్యాయాలు రిజిష్టరు పోస్టుద్వారా మరియు కోర్టుద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనిక కాలయాపన చేయుచున్నందున, కోర్టువారి వుత్తర్వుల ప్రకారం ఈ పేపరు ద్వారా మీకు నోటీసులు పంపడమైనది. కావున మీరు 28-03-2025వ తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గంటలకు స్వయంగా గానీ, లాయరు ద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియడల మీపరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా తెలియపరచటమైనది.

వాయిదా తేది : 28-03-2025

ఇట్లు
బొడ్డు రామలింగం
వాది తరపున న్యాయవాది
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 541/2023

షేక్ ఖాసీం వలి .. వాది
వర్సస్
బంగారు కనక రత్న చారి .. ప్రతివాది

టు,
ప్రతివాది చిరునామా
ప్రతివాది) బంగారు కనక రత్నచారి
తండ్రి విశ్వరూప చారి,
వయసు సుమారు 27 సంవత్సరాలు,
హిందూ, ప్రైవేటు ఉద్యోగి,
నివాసం ఇంటి నం. 5-12-118/54బి,
షాజ్ నగర్, గిద్దలూరు టౌన్, పోస్ట్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీపైగిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పైకోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 21వ తేదీ మార్చినెల 2025 సం.లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేని చో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 16-03-2025 **ఇట్లు**
శ్రీ షేక్ యాసిన్ బాషా,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9346513649

MARKAPUR MUNICIPALITY

e-procurement tender notice Roc. No. 76-2022- E1, Dt 17-03-2025
NIT. No. 14/2024-25 to 23/2024-25 (Ten Works Only)
General Funds- Rs. 42.15 Lakhs

Further details can be seen at 'eprocurement Market place in www.apeprocurment . gov.in officer inviting bids Commissioner, Markapur, Municipality, Markapur, Andhra Pradesh. Ph. No. 9704111535.

Sd/-XXXXXXX
COMMISSIONER
MARKAPUR MUNICIPALITY

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ ఏవో సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడీవో కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు విక్రయ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏవో సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్యకరమైన కూరగాయలు తినడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతి సోమవారం ఈ స్టాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రసాయనాలు, పురుగుమందులతో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తినడం వలన అనేక జబ్బులకు గురవుతున్నామని తెలిపారు. ఆరోగ్యం కోసం ఎలాంటి రసాయనాలు, పురుగు మందులు వాడకుండా సేంద్రియ ఎరువులు, కషాయలతో పండించిన

కూరగాయలు కొనుగోలు చేస్తున్న దృశ్యం

కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

కొండపి: ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన ఉత్పత్తులతో ఆరోగ్యంగా ఉంటారని ఏవో డి.విజయ్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వ భవనాల సమూదాయంలో ఇలవర, పెట్లూరు, పెరిదేపి, రావులకొల్లు యూనిట్లలో ఏటీఎం మోడల్, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను విక్రయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృ తి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు, పండ్లు తా జాగా నాణ్యతగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామాంజనేయులు, తహశీల్దార్ మురళి, సీడీ పీవో మాధవి లత కూరగాయలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసీఎంఎఫ్ మాస్టర్ ట్రైనర్ ఎస్తేరు, యూనిట్ ఇన్‌ఛార్జిలు రంజిత్, మందాకిని, మాధవ, ఐసిఆర్పిలు జ్యోత్స్న గౌతమి, సుహానా, ఏడుకొండలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పొన్నలూరు

మండలంలోని కె.అగ్రహారంలో మంగళవారం ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రామాలయం ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కంటికి సంబంధించిన సమస్యలు, ఎముకలు, కీళ్లు, నరాలు మరియు సాధారణ వ్యాధులుకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసీజీ, షుగర్, బిపి పరీక్షలు ఉచితంగా చేసి అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-కొండపి

మద్యం తాగి వాహనం నడుపుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకోని కోర్టులో హాజరు పరిచినట్లు కొండపి ఎస్ఐ ప్రేమకుమార్ తెలిపారు. కొండపిలో సోమవారం సాయంత్రం పోలీసు సిబ్బందితో వాహనాలు తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని కూడా గుర్తించి ప్రమాదాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సభ్యత కార్డులను అందజేస్తున్న జయంత్ బాబు

ప్రతి ఒక్కరికీ సభ్యత్వం కార్డులు ఇవ్వాలి

మండల టిడిపి అధ్యక్షులు మండవ జయంత్ బాబు

ప్రజాశక్తి-మద్దిపాడు

టిడిపి సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ సభ్యత్వం కార్డులు అందజేయాలని మండల టిడిపి అధ్యక్షులు మండవ జయంత్ బాబు తెలిపారు. మద్దిపాడులోని టిడిపి కార్యాలయంలో సోమవారం సభ్యత్వ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షలు ప్రమాద బీమా లభిస్తుందన్నారు. కుటుంబ సాధికార సారథులు, బూత్ కన్వీనర్లు ప్రతి ఇంటికీ వెళ్లి సభ్యత్వం కార్డులను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముళ్ళూరి మురళి, నరసింహారావు, రెబ్బవరపు ప్రభాకర్, మారెళ్ల సురేంద్ర, మన్నె శేషయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

పరీక్షకు ఆలస్యమైతే 100కు డయల్ చేయండి

ప్రజాశక్తి-కొండపి

పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్ష సమయానికి వెళ్లలేని పరిస్థితుల్లో 100కు డయల్ చేయడం కానీ, 9121102109 నెంబర్‌కి కానీ ఫోన్ చేయాలని ఎస్ఐ ప్రేమ్ కుమార్ సూచించారు. పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ట్రాన్స్‌పోర్టు దొరక్క, అనివార్య కారణాల వల్ల సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోలేని పక్షంలో పోలీసులకు ఫోన్ చేస్తే సిబ్బంది పరీక్ష కేంద్రానికి తీసుకువెళ్తారని ఎస్ఐ తెలిపారు.

గ్రావెల్ అక్రమ తవ్వకాల అడ్డగింత

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని పల్లమల్లి సమీపంలో చిన్నతిప్ప ప్రాంతంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలను గ్రామస్తులు, ఐటీ ఉద్యోగులు అడ్డుకున్నారు. బెంగళూరు-అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం కోసం పల్లమల్లి సమీపంలోని చిన్నతిప్ప సర్వేనెంబర్ 33/2లో నాలుగు హెక్టార్ల భూమిలో గ్రావెల్ తవ్వుకోవడానికి ప్రభుత్వం టెంపరరీగా మెగా కంపెనీకి అనుమతి ఇచ్చింది. అయితే గత 50 రోజులుగా మెగా కంపెనీ వారు తమకు అనుమతి ఇచ్చిన నాలుగు హెక్టార్లలతో పాటు పక్కన ఉన్న పట్టా భూములలో నాలుగు హెక్టార్లలో గ్రావెల్ త్రవ్వకాలు ప్రారంభించారు. ఇది గమనించిన గ్రామస్తులు, ఐటి ఉద్యోగస్తులు గ్రావెల్ తవ్వకాలను అడ్డుకున్నారు. గత నాలుగు రోజులుగా గ్రామస్తులు అడ్డుకుంటున్నా వారు వెళ్లకుండా తిరిగి తవ్వకాలు ప్రారంభిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. సోమవారం సర్వేయర్ సర్వే చేసి, పట్టా భూములలో త్రవ్వకాలు చేసిన సంగతి వాస్తవమేనని

టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

నిర్ధారించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఇలా చిన్నతిప్ప, కొండ ప్రాంతాలలో గ్రావెల్ త్రవ్వడం వల్ల గోల వాగు పూర్తిగా దెబ్బతిన్నదని, కొండ నుంచి వచ్చే వర్షపు నీరు పెద్ద చెరువుకు నీరు పూర్తిగా ఆగిపోతుందని పేర్కొన్నారు. గ్రావెల్ తవ్వకాలు ఆపాలని, పట్టా భూములలో నష్టపోయిన గ్రామస్తులకు నష్టపరిహారం ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు. టెంపరరీ లీజ్ అంటే నెలరోజులేనని, అయితే గత 50 రోజులుగా గ్రావెల్ త్రవ్వడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

సిమెంటు రోడ్డు నిర్మించాలని కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అరుణోదయ కాలనీ చివరిలైన్‌లో సిమెంట్ రోడ్డు నిర్మించాలని కాలనీవాసులు సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావిజ్ఞప్తుల కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తాము 1994 నుంచి కాలనీలో నివాసం ఉంటున్నామన్నారు. అప్పటి ప్రభుత్వం ఇళ్లపట్టాలు మంజూరు చేశాక కరెంటు సౌకర్యం, మట్టి రోడ్డు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా తదితర కార్యక్రమాలతో క్రమక్రమంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ నేపథ్యంలో కొందరు అక్రమార్కులు ఈ కాలనీ రోడ్డు తమదని గ్రూపులు గ్రూపులుగా వచ్చి తమను నిత్యం భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీకు రోడ్డు లేదని, మీ ఇళ్లు కూడా తీసివేయాలంటూ

కలెక్టరేట్‌కు వచ్చిన అరుణోదయకాలనీ వాసులు

బెదిరింపులకు గురిచేస్తున్నారని వాపోయారు. తమను బెదిరింపులకు గురిచేస్తున్న వారి నుంచి రక్షణ కల్పించాలని కోరారు. కాలనీకి సిమెంటు రోడ్డు, డ్రైనేజి కాలువలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

మద్దిపాడులో ఫాగింగ్

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల కేంద్రమైన మద్దిపాడులో సర్పంచ్ వెంకటే శ్వర్లు ఆధ్వర్యంలో కార్యదర్శి పర్యవేక్షణలో దోమల నివా రణ కోసం సోమవారం ఫాగింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా ఆఫీస్ నుంచి సబార్డినేట్ ఆఫీసర్ పి.శ్రీనివాస రావు ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్ర త్తల గురించి వివరించారు. నివాస ప్రాంతాలలో నీరు నిలవ కుండా చూడాలని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం వైద్యాధికారి డాక్టర్ ఆనంద్ మోహన్, సూపర్‌వైజర్ బాలకోటయ్య పర్యవేక్షించారు.

ఫాగింగ్ చేస్తున్న సిబ్బంది

వినతిపత్రం అందజేస్తున్న పెన్షనర్లు

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సోమవారం శింగరాయకొండ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పెన్షనర్లు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బకాయిలను తక్షణం విడుదల చేయాలని కోరారు. ఈహెచ్ఎస్ కార్డుపై హాస్పిటల్‌లో వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సరిపాల ఈశ్వరయ్య, జెట్టి సూర్య, చంద్రశేఖర్ రెడ్డి, ఎస్.కె మల్లాంగి, టి.రామ్మూర్తి, రిటైర్డ్ తహశీల్దార్ తన్నీరు వెంకటేశ్వర్లు, కె.నాగేశ్వరరావు, జి.కృష్ణయ్య, షేక్ అహ్మద్, ఎల్.గిరిరాజు, పులగర కృష్ణయ్య, కె.చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

ఒకరిని మాత్రమే అరెస్టు చేసినట్లు చూపుతున్న పోలీసులు

గంజాయి కేసులో నిందితుడు పరారీ

అనుమానాస్పదంగా ఎక్సైజ్ సిబ్బంది తీరు

ప్రజాశక్తి-శింగరాయకొండ

గంజాయి కేసులో అరెస్టయిన నిందితుడు శింగరాయకొండ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నుంచి పరారైన సంఘటన సోమవారం జరిగింది. శింగరాయకొండలో ఆకస్మిక తనిఖీలు చేసిన ఎక్సైజ్ అధికారులు ఇద్దరిని అదుపులోకి తీసుకొని 150 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఆళ్ల హరిచంద్ర, శివ అనే ఇద్దరు నిందితులను సోమవారం ఉదయం కోర్టుకు హాజరు పరిచేందుకు సిద్ధం చేస్తున్న సమయంలో శివ యువకుడు బాత్రూంకి వెళ్ళి గోడ దూకి పరారయ్యాడు. సిబ్బంది గాలించినా ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. జిల్లా అధికారులు పట్టిస్తూ ఉంటే ఇక్కడ ఉన్న అధికారుల నిర్లక్ష్యంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిందితుడు పరారైన విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచి, రికార్డులు తారుమారు చేసేందుకు ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. కాగా శింగరాయకొండలోని చేపల మార్కెట్ సమీపంలో తనిఖీలు నిర్వహించి ఒక వ్యక్తిని, అతని వద్ద నుంచి 100 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ శివకుమారి సోమవారం తెలిపారు. నిందితుడికి గంజాయి అమ్మిన శివ పరారయ్యారని సీఐ తెలపడం విశేషం.

వరిగడ్డి వామి దగ్ధం

ప్రజాశక్తి-సంతమాగులూరు

దగ్ధమవుతున్న వరిగడ్డి

మండలంలోని తంగేడుమల్లిలో సోమవారం మధ్యాహ్నం 15 ఎకరాల వరిగడ్డి వామికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా దగ్ధమైంది. అందిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సరిమల్ల భాస్కరరావు, సరిమల్ల నాగేష్ అనే రైతులు వారి ఇంటి సమీపంలోనే వరిగడ్డి వామి ఏర్పాటు చేసుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో వామి పూర్తిగా దగ్ధమైంది. దీంతో రూ.1.50 లక్షల నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. తమ పశువుల కోసం ఎకరానికి పదివేల రూపాయలు చొప్పున కొనుగోలు చేసి గడ్డివామి వేసుకున్నామన్నారు. దగ్ధమైన సమయంలో గాలి వీచకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. పోలీసులు నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల పట్టణంలోని వివిఎస్ నగర్ రెండో బజారులో నివాసం ఉంటున్న చీదెళ్ల శ్వేత అనే గృహిణి సోమవారం ఇంటి బయట నిలబడి ఉండగా దుండగుడు మెడలోని బంగారు చైన్ లాక్కెళ్లాడు. ఈ బంగారు చైను నాలుగు తులాల బరువు ఉంటుందని ఆమె తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆ వీధిలో ఉన్న సీసీ పుటేజ్‌ల ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్‌పై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఈనెల 17 నుంచి 22 వరకూ ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు సోమవారం తెలిపారు. వరంగల్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల పిన్సిపాల్ కె. జగదీష్ బాబు తెలిపారు. వివిధ కళాశాల నుంచి 80 మందికి పైగా అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొంటునట్లు సిఎస్ఇ విభాగాధిపతి పి.హరిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకులు పాల్గొన్నారు.

'శ్మశాన వాటిక' సమస్యతో ఇక్కట్లు

ప్రజా చైతన్య యాత్ర బృందం ఎదుట అంబేద్కర్ నగర్ వాసుల ఆవేదన

ప్రజాశక్తి -ఇంకొల్లు

శ్మశాన వాటిక, ముగురునీటి కాలువలు సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు మండల పరిధిలోని అంబేద్కర్‌నగర్, వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు నిర్వహిం చేందుకు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. అంబేద్కర్ నగర్, స్టాలిన్‌పేటలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమ్యలను ఏకరువు పెట్టారు. అంబేద్కర్‌నగర్‌లో 600 కుటుంబాల వారు నివశిస్తున్నట్లు తెలిపారు. చెరువు కట్ట సమీపంలో కొద్ది స్థలంలో శ్మశాన వాటిక ఉన్నట్లు తెలిపారు. దీంతో చనిపోయిన వారిని ఒకరిపై ఒకరిని సమాధి చేసే పరిస్థితి ఏళ్ల తరబడి ఉందన్నారు. మురుగుకాలువలు లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు స్టాలిన్‌పేట వాసులు తెలిపారు. మురుగు పేరుకు పోవంతో దోమలు వ్యాప్తి చెందిన అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ శ్మశాన వాటిక సమస్యతో ప్రజలు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. శ్మశాన వాటికకు స్థలం కేటాయించి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, మండల నాయకులు బొగ్గవరపుశంకర్రావు, కె. గంగయ్య, మాదాల అంజయ్య, తన్నీరు గోవిందరాజులు, నల్లపనేని రంగారావు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో శ్మశాన వాటికను పరిశీలిస్తున్న నాయకులు

కొల్లూరులో ప్రజలతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

కొల్లూరు : దోమలతో అల్లాడుతున్న కాలువ కట్ట వెంబడి నివసించే పేదలు వాపోయారు. కొల్లూరు నుంచి ఈపూరు వైపు వెళ్లే కాలువ కట్ట వెంబడి పేదలు నివసిస్తున్న ప్రాంతాల్లో ప్రజాచైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలు తమ సమస్యలను చైతన్య యాత్ర బృందం వద్ద ఏకరువు పెట్టారు. ఉపాధి హామీ చట్టం పనులు కనీసం వారం రోజులు కూడా కల్పించలేదని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు టి.కష్ణమోహన్ మాట్లాడుతూ దోమల కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కమిటీ సభ్యుడు బోనిగల సుబ్బారావు, స్థానిక మహిళలు తోడేటి జయమ్మ సుశీల, రమాదేవి ,తులసి తదితరులు పాల్గొన్నారు

నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయించాలి

రైతు, కౌలు రైతు సంఘాల డిమాండ్

ప్రజాశక్తి - పంగులూరు

నల్లబర్లీ పొగాకును కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయించాలని మండల రైతు సంఘం,కౌలు రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశాయి. నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయించాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దారు సింగారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి నాగబోయిన రంగారావు మాట్లాడుతూ నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంపెనీ వారిని పిలిచి, వారితో మాట్లాడి కొనుగోలు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. నల్లబర్లీ పొగాకును గత సంవత్సరం కొన్న ధరకే ఈ ఏడాది కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గత సంవత్సరం పొగాకు వ్యాపారంలో ఆయా కంపెనీలకు మంచి లాభాలు వచ్చినట్లు తెలిపారు. అందువల్లనే ఈ సంవత్సరం పొగాకు సాగుకు రైతులను ఆయా కంపెనీలు ప్రోత్సహించినట్లు తెలిపారు. ఇప్పుడు కొనుగోలు చేయకుండా మొఖం చాటేస్తున్నాయన్నారు. గ్రామాల్లో బర్లీ పొగాకు రైతులు పరిస్థితి ఏమిటో తెలుసుకొని ,కొనుగోలుకు అనుకూల పరిస్థితులు ఏర్పాటు చేయాలని, లేకుంటే రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో పత్తిని టుబాకో బోర్డు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ, ఇప్పుడు కూడా ప్రభుత్వమే చొరవ తీసుకోవాలని అన్నారు. బర్లీ పొగాకుకు ఇప్పటివరకు ఒక విధానం అంటూ లేదని, బర్లీ పొగాకును కూడా టుబాకో బోర్డులో చేర్చాలన్నారు. బోర్డులో చేర్చితే వ్యాపారులు బోర్డు ద్వారానే కొంటారని తెలిపారు. ఇప్పుడు అన్ని రకాల పంటలను కౌలు రైతులే సాగు చేస్తున్నారని తెలిపారు. కౌలు రైతులు వ్యవసాయాన్ని వదిలేస్తే, దేశ ప్రజలు అల్లాడి పోతారని, చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం చొరవ తీసుకొని నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోతే, రైతులు ఈ సంవత్సరం పూర్తిగా నష్టాలు ఊబిలో కూరుకు పోతారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు , కౌలు రైతులు గుడిపాటి మల్లారెడ్డి, తలపనేని సుబ్బారావు , ఆదాం సాహెబ్, పాలపర్తి తిరుపతయ్య, నాయపాము ప్రభాకర్, ఇంటూరి శ్రీనివాసరావు, సుబ్బారావు, కోటయ్య, పోతారావు, జాన్, రాఘవులు, కపారావు, దేవ సహాయం, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న కౌలు రైతులు

లక్ష్మి మృతికి కంపెనీ యాజమాన్యమే బాధ్యత వహించాలి

- పని ఒత్తిడితోనే ఆత్మ హత్య
- రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- సిపిఎం నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - చీరాల

చీరాల మండలం కావూరివారిపాలెం గ్రామంలోని రాయల్ మెరైన్ పని చేస్తున్న కొర్రా లక్ష్మి (22) అనే యువతి పని ఒత్తిడితోనే ఆత్మహత్యకు పాల్పడిందని, ఆమె మతి కి కంపెనీ యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులు కొర్రా బాబూరావు, దామోదర్‌ను చీరాల ఏరియా వైద్యశాల వద్ద సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి ఎన్.బాబూరావు,పి. కొండయ్య,ఎం. వసంతరావు సోమవారం పరామర్శించారు. పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. విశాఖపట్నంకు చెందిన మహిళ కొర్రా లక్ష్మి రాయల్ మెరైన్ కంపెనీలో పనికోసం 5 నెలల క్రితం మరో మహిళతో కలిసి వచ్చినట్లు తెలిపారు. ఆమె ఇక్కడి వచ్చిన విషయం వారి కుటుంబ సభ్యులకు కూడా తెలియదన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 11:30 గంట సమయంలో లక్ష్మి తన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఏడ్చినట్లు తెలిపారు. అనంతరం కొద్ది సేపటి తర్వాత లక్ష్మి బాత్రూంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు మెరైన్ కంపెనీ హాస్టల్ వార్డెన్ ఫోన్ ద్వారా తెలిపినట్లు పేర్కొన్నారు. లక్ష్మి మృతిపై అనుమానాలు ఉన్నాయన్నారు. పని ఒత్తిడితో వల్లే ఆమె చనిపోయిందని, ఆమె మతికి పూర్తి బాధ్యత కంపెనీ వహించాలన్నారు.లక్ష్మి మృతిపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. కంపెనీలో పనికోసం వచ్చే వలస కార్మికులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. కార్మికులకు సంబందించిన వివరాలు, రికార్డులు కనీసం లేబర్ డిపార్టుమెంట్ వద్ద కూడా లేదన్నారు. కంపెనీలో విజిట్ చేసిన దాఖలాలు కూడా లేవన్నారు. మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ సిపిఎం అండగా ఉంటుందన్నారు. మృతురాలి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న నాయకులు

మిర్చి పంటను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

మిర్చి రైతులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - మేదరమెట్ల

మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని సిపిఎం కోరారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో రైతులు సాగు చేసిన మిర్చి పంటను పరిశీలిస్తున్న సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి గంగయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు తలపనేని రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మోంద్రు ఆంజనేయులు, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు కె. శ్రీనివాసులు, దశరథ, రవి, మల్లారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముడత తెగులు కారణంగా పంట దిగుబడి బాగా పడిపోయినట్లు రైతులు తెలిపారు. ఎకరానికి 10 నుంచి 15 క్వింటాళ్లకు మించి దిగుబడి వచ్చేపరిస్థితి లేదని తెలిపారు. గిట్టుబాటు ధరలు కూడా లేవని, ఫలితంగా నష్టాలు తప్పవని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెగుళ్ల కారనంగా మిర్చి దిగుబడి పడిపోయినట్లు తెలిపారు. గిట్టు ధరలు కూడా లేకపోవడం రైతులను అప్పుల ఊబిలోకి నెట్టే పరిస్థితి కనిపిస్తున్నది. ప్రస్తుతం క్వింటా మిర్చి రూ.7 వేల నుంచి రూ.12 వేల లోపే కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు వినతి

ప్రజాశక్తి- చీరాల

చీరాల పట్టణంలోని 31వ వార్డు దళిత వాడల లోని ప్రభుత్వ భూములు అన్యాకాంతం అవుతున్నాయని, వాటిని కాపాడి పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు అందించాలని అభివద్ధి సాధన సమితి నియోజకవర్గ నాయకులు కోరారు. ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడుకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అంజదేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణ మురుగు దండుబాటులో పేదలు, దళితులు, వీకర్ సెక్షన్ ప్రజలు నివసిస్తున్న 31వ వార్డు భూములు మీదగా చీరాల మున్సిపాలిటీ అధికారులు మున్సిపల్ ప్లాన్ అప్రూవల్ లేకుండా చట్ట వ్యతిరేకంగా ఓపెన్ నాలాగా వదలడం వల్ల ఆ ప్రాంతంలోని ప్రజలు అనేక సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. భవిష్యత్తు ప్రణాళిక లేకుండా మున్సిపల్ అధికారులు ఎస్‌టిపి నిర్మిస్తే దళిత గ్రామాల అభివద్ధికి పూర్తిగా ఆటంకంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకుడు శీలం రావి, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

'బ్యాలెట్ 'తో ఎన్నికలు నిర్వహించాలి

ప్రజాశక్తి - బాపట్ల

రాబోవు ఎన్నికల్లో భారతదేశంలో ఇవిఎంల స్థానంలో బ్యాలెట్‌ను ప్రవేశపెట్టాలని కోరుతూ సమాజ్‌వాది పార్టీ జిల్లా అధ్యక్షుడు మేధా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం మేధ శ్రీనివాసరావు విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుతం లోక్ సభ సభ్యుల సంఖ్యకు సంబంధించి భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ తర్వాత మూడవ అతిపెద్ద పార్టీగా సమాజ్‌వాది పార్టీ ఉందన్నారు. సమాజ్‌వాది పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ ఇటీవల లోక్ సభలో మాట్లాడుతూ తమ పార్టీ ఉత్తర్ ప్రదేశ్‌లో 80/80 లోక్ సభ స్థానాలు గెలిచినట్లు తెలిపారు. అయితే ఇవిఎంల కంటే తాను బ్యాలెట్ సిస్టం ఉండాలని కోరుకుంటానని తెలిపినట్లు తెలిపారు. అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యలకు లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇతర ఇండియా అలయన్స్ కూటమి సభ్యులు ఏకీభవించినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో బ్యాలెట్ విధానం ద్వారా అసెంబ్లీ పార్లమెంట్ సభ్యులను ఎన్నుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మోర్ల చిన్న వెంకటేశ్వరరావు, కాంద్రు శరత్ కుమార్, జయ రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'రిమ్స్'లో వేధిస్తున్న తాగునీటి సమస్య

ప్రజాచైతన్య యాత్రలో సీపీఎం నేతల దృష్టికి సమస్యలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒంగోలు రిమ్స్‌లో తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. సిపిఎం ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సోమవారం రిమ్స్ వైద్యశాలను సందర్శించింది. పలువురు వైద్యశాలలోని సమస్యలను సీపీఎం నేతల ఎదుట చెప్పుకున్నారు. మరుగుదొడ్లు దుర్గంధభరితంగా ఉన్నాయని, పలు వార్డుల్లో వైద్య సిబ్బందికి, రోగులకు ఒకే మరుగుదొడ్డి వాడుకోవలసిన దుస్థితి ఉందన్నారు. కాన్పుల గదులు, ఐసీయూలో ఉండే పేషెంట్ల బంధువులు ఉండేందుకు ఎటువంటి వసతులు లేవన్నారు. గదుల బయట వరండాలో మగ్గవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వరండాలో ఫ్యాన్ సౌకర్యం లేకపోవడంతో దోమలు బెడద తీవ్రంగా ఉందన్నారు. తొలుత బైపాస్ రోడ్డు, మస్తాన్ దర్గా సెంటర్ వద్ద భవన నిర్మాణ కార్మికుల అడ్డాలను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ స్వగృహ కల్ప ప్రాంతాన్ని సందర్శించగా, స్థానికులు, మురుగు కాలువలు, రహదారులు, తాగునీటి సమస్యలపై ఏకరువు పెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పి.కల్పన, కె.రమాదేవి, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.రమేష్, తంబి శ్రీనివాసులు, నగర నాయకులు టి.మహేష్, సీనియర్ నాయకులు పి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

ముండ్లమూరు ఎస్టీ కాలనీవాసులతో మాట్లాడుతున్న నేతలు

కాలువను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

కారుమంచి కాలువను పునరుద్ధరించాలి

చీమకుర్తి: గత రెండేళ్లుగా కారుమంచి కాలువలో పూర్తిస్థాయిలో నీరు పారడం లేదని, విరిగిపడిన కారుమంచి కాలువ గట్టును పునర్నిర్మించాలని పలువురు రైతులు సిపిఎం నాయకులను కోరారు. సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సోమవారం సిపిఎం నాయకులు కారుమంచి కాలువ గట్టు మధుకాన్ క్వారీలో విరిగిపడిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువు రైతులు సిపిఎం నాయకులతో సమస్యలు తెలిపారు. గత రెండేళ్ల క్రితం కారుమంచి కాలువ గట్టు పక్కనే ఉన్న మధుకాన్ క్వారీలోకి జారిపోయిందని వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ కాలువను తిరిగి నిర్మించి పూర్తిస్థాయిలో నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు, జిల్లా నాయకులు పమిడి వెంకటరావు, పూసపాటి వెంకటరావు, మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, మండల నాయకులు కె.చిన్నపరెడ్డి, టి.రామారావు, బి.ఓబులేసు, ఆంజనేయులు, ఎం.లక్ష్మీనారాయణ, శంకర్ పాల్గొన్నారు.

ముండ్లమూరు: మండల కేంద్రమైన ముండ్లమూరులోని ఎస్టీ కాలనీలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం నాయకులు సోమవారం పర్యటించారు. కాలనీలో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, అంతర్గత రోడ్లు, సైడ్ కాలువలు, పక్కా గృహాలు లేక పూరిపాకలోనే నివసిస్తున్నామని కాలనీవాలసులు పేర్కొన్నారు. మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు. గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బోడపాటి హనుమంతరావు, గాలి వెంకటేశ్వర్లు, నన్నం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వేలం నిర్వహిస్తున్న దృశ్యం

పొగాకు కనిష్ట ధర కిలో రూ.260

ప్రజాశక్తి-కొండపి

స్థానిక పొగాకు వేలం కేంద్రంలో సోమవారం నిర్వహించిన వేలంలో పొగాకు కనిష్ట ధర కేజీ రూ.260 పలికిందని వేలం నిర్వహణ అధికారి జి సునీల్ కుమార్ తెలిపారు. కోయవారిపాలెం, దాదానాయుడుపాలెం, ధర్మవరం గ్రామాలకు చెందిన రైతులు 285 బేళ్లను వేలానికి తీసుకొని రాగా అందులో 260 బేళ్లు కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో 25 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.280, కనిష్ట ధర రూ.260, సరాసరి ధర రూ 277.31 పలికింది. వేలంలో 11 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

వైద్యశాల అభివృద్ధికి సహకరించండి

అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

నియోజకవర్గ సమస్యల ప్రస్తావనే లక్ష్యంగా శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అసెంబ్లీలో మరోసారి తన వాణి వినిపించారు. వైద్యశాలల సమస్యలపై అసెంబ్లీలో సోమవారం ప్రస్తావించారు. కనిగిరి వైద్యశాలలో మార్చురీ శిథిలావస్థకు చేరిందని, పోస్టు మార్టం చేసేందుకు ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. మార్చురీ సక్రమంగా లేకపోవడంతో ఆ బాడీని తరలించాలంటే రూ.10 నుంచి రూ.20 వేలు ఖర్చు అయ్యే పరిస్థితి ఉందన్నారు. గత ప్రభుత్వంలో విలేజ్ హెల్త్ క్లినిక్స్ అన్ని చోట్ల ఆర్భాటంగా ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్స్ పట్టించుకోలేదన్నారు. అక్కడ ఆయాలను నియమించలేదని తెలిపారు. విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో ఆయాలను ఏర్పాటు చేసి, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రికి వీలైనంత త్వరగా మత్తు డాక్టర్‌తో పాటు అవసరమైన డాక్టర్లను ఇక్కడకు బదిలీ చేసి పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి తోడ్పాటు అందించాలని కోరారు.

మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్ర

ఉగ్రనరసింహారెడ్డికి మంత్రి ప్రశంస

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డిని మంత్రి సత్య కుమార్ యాదవ్‌తో పాటు అసెంబ్లీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, సహచర ఎమ్మెల్యేలు అభినందించారు. ఉగ్రనరసింహా రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేకంగా అసెంబ్లీలో ప్రస్తావించారు. కనిగిరి ప్రభుత్వాస్పత్రిలో కంగారు మదర్ కేర్ సెంటర్‌ను పూర్తిగా సొంత నిధులు, దాతల సహకారంతో నిర్మించడం అభినందనీయమన్నారు. ఇది చాలా అద్భుతంగా ఉందని, మంత్రి కనిగిరి హాస్పిటల్‌కు వెళ్ళి చూడాలనుకుంటున్నట్లు వెల్లడించారు. అనంతరం స్పీకర్ రఘురామ కృష్ణ రాజు స్పందిస్తూ ఎమ్మెల్యే ఉగ్రను స్ఫూర్తిగా తీసుకోవాలని సహచర ఎమ్మెల్యేలకు సూచించారు.

వ్యవసాయ శాఖ అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలంలోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో సోమవారం శింగరాయకొండ సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల రైతు సేవా కేంద్రం సిబ్బందికి మరియు వ్యవసాయ అధికారులకు హెూం కంపోస్టింగ్, పోషక, కిచెన్ గార్డెన్, మిద్దె తోటల పెంపకంపై కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ నిర్వహించారు. శింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ.నిర్మల కుమారి అధ్యక్షతన జరిగిన శిక్షణ కార్యక్రమంలో డిపిడి ఆత్మ ఎం.విజయనిర్మల మాట్లాడుతూ సిబ్బంది అందరి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. డిటిసి డి ఆర్ సి ఎస్ రామ్మోహన్ వివిధ రకాల కంపోస్ట్ పిట్‌ల తయారీ గురించి వివరించారు. డిఆర్ సి ఎడిఎ జె.వెంకట్రావు, హైడ్రోపోనిక్ కల్టివేషన్ గురించి వివరించారు. డిఆర్‌సి వ్యవసాయ అధికారులు వి.వెంకట శేషమ్మ, ఏ.శైలజారాణి హెూమ్ కంపోస్టింగ్, పోషక కిచెన్ గార్డెన్, మరియు పెరటి, మిద్దోటల పెంపకం గురించి పి పి టి ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆత్మ పిడి విజయ నిర్మల

రైలు పట్టాలపై లారీలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

రైలు పట్టాల మీద లారీలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ దృశ్యాలను స్థానికులు ఆసక్తిగా గమనించారు. విజయవాడ- గూడూరు మధ్య నూతనంగా రైల్వే శాఖ ఏర్పాటు చేస్తున్న 3వ రైల్వే లైను నిర్మాణ పనుల్లో రైల్వే అధికారులు కాంట్రాక్టర్లు కొత్త కొత్త ఆలోచనతో పనులు మొదలుపెట్టారు. పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు రైల్వే మూడో లైన్‌కు కంకర తోలేందుకు ఇబ్బందికరంగా ఉండడంతో టిప్పర్ లారీలకు ఏకంగా టైర్లను తొలగించి రైల్వే చక్రాలను బిగించి రైల్వే ట్రాక్ మీద ఆ లారీలను నడిపించారు. శింగరాయకొండ, టంగుటూరు మధ్య జరుగుతున్న ఈ రైల్వే లైను పనుల్లో లారీ రైల్వే ట్రాక్ మీద వెళ్ళటం ఇక్కడ కనిపించింది.

పట్టాల మీద ఉన్న లారీలు

మార్షల్ ఆర్ట్స్‌లో స్మార్ట్‌జెన్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-శింగరాయకొండ

విజయవాడలో నేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో శింగరాయకొండలోని స్మార్ట్ జెన్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు దక్ష్, శ్రేయన్‌లు మొదటి బహుమతి సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి తెలిపారు. సోమవారం జరిగిన దక్ష్ అండ్ శ్రేయన్‌ల అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దక్ష్ కేవలం కరాటేలోనే కాకుండా, స్కేటింగ్‌లో కూడా బాగా రాణిస్తున్నాడన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆమె అభినందించారు. అనంతరం దక్ష్, శ్రేయన్‌లకు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

వర్కు షాపులో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపక బృందం

పేస్ కళాశాలలో ముగిసిన వర్క్‌షాప్

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ట్రిపుల్‌ఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పి.సి.బి డిజైన్ మీద వర్క్‌షాపు మూడు రోజుల పాటు నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌నకు ముఖ్య అతిథిగా ఎస్‌వీ టెక్నాలజీస్ నెల్లూరు మేనేజింగ్ డైరెక్టర్ బి.వెంకట సుమంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత కాలంలో పి.సి.బి డిజైన్‌కు ఉన్న ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికె మూర్తి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సర్క్యూట్ డిజైనింగ్‌కు చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. ఇటువంటి అవగాహనా సదస్సులు ఎంతో ఉపమోగమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్‌మెంట్ మద్దిశెట్టి కళ్యాణ్, త్రిపుల్–ఈ విభాగాధిపతి బి.నాగరాజు, కో–ఆర్డినేటర్ బి.విజయ్‌చంద్ర, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

డ్రోన్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్న సీఐ సోమశేఖర్

డ్రోన్ కెమెరాతో నేర నియంత్రణ

సిఐ సోమశేఖర్

ప్రజాశక్తి-కొండపి

నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరా సహాయపడుతుందని కొండపి సీఐ సోమశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ పరిధిలోని ఎస్సైలకు, పోలీస్ సిబ్బందికి డ్రోన్ కెమెరాల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు డ్రోన్ కెమెరా ద్వారా అడ్డుకట్ట వేయవచ్చు అని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు, ఏ ప్రాంతంలో ఎలాంటి పరిస్థితులు జరుగుతున్నాయో డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించి చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎస్ఐ ప్రేమ్ కుమార్, పొన్నలూరు ఎస్ఐ అనూక్, సర్కిల్ పరిధిలోని సిబ్బంది పాల్గొన్నారు.

నిర్దేశించిన గడువు లోపు సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఫిర్యాదుదారుల పట్ల సహదయ భావంతో వ్యవహ రించాలని ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను కోరారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా లోని అమర్తలూరు గ్రామానికి చెందిన 60ఏళ్ల వయస్సు కలిగిన మాజేటి శంకర్ కుమార్ అనేవ్యక్తి కాలికి గాయమై నడవడానికి ఇబ్బంది పడుతు తన సమస్యను చెప్పుకోవడానికి ఎస్పీ నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు రాగా సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న ఎస్పీ స్వయంగా అతడి వద్దకే వెళ్ళి అతడి సమస్య అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు ఎంతో భాదతో సమస్యల పరిస్కారం కోసం వస్తుంటారని, వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించి సహృదయ భావంతో మాట్లాడి సమస్యను విని పరిష్కారం చేస్తామనే భరోసా కల్పించాలని ఆదేశించారు. అర్జీలను చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు, ఇతర సమస్యలతో 54 మంది అర్జీ దారులు తమ సమస్యలు స్వయంగా విన్నవించుకున్నారని తెలిపారు. వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు పంపినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్పీ టిపి విఠలేశ్వర్, పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి సమస్య వింటున్న ఎస్పీ తుషార్ డూడి

కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

రైతులకు అండగా ప్రభుత్వం

ప్రజాశక్తి - వెలిగండ్ల

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలబడిందని టిడిపి నాయకులు శ్యామల కాశిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన వెలిగండ్ల రైతు సేవా కేంద్రంలో ఎపి మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందులు కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఉత్పత్తులను కనీస మద్దతు ధర రూ.7555తో వారి వద్ద నుంచి నేరుగా కొనుగోలు చేయడం ద్వారా రైతులు నుండి దళారులు కొనుగోలు చేయకుండా నివారించ వచ్చని అన్నారు. దీని ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. గతంలో కందులు కొనుగోలు సకాలంలో ప్రారంభించక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే కాక నష్టపోయారని తెలిపారు. మండలం లోని వెలిగండ్ల, గన్నవరం పంచాయతీల్లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పంటకు గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు. బయటి మార్కెట్లో కందుల ధర రూ.6500 మాత్రమే ఉందని తెలిపారు. కావున మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు సేవా కేంద్రాల్లో పంట నమోదు చేసుకున్న రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కందులు విక్రయించిన వెంటనే రైతుల కాతాల్లో నగదు జమ అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎడిఎ ఇవి రమణ, ఎఒ ఎన్ రంగకృష్ణ, టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, యేరువ చెంచిరెడ్డి, కేసరి రమణారెడ్డి, కారంపూడి వెంకటేశ్వర్లు, అద్దంకి నారాయణ, రొండా వెంకటేశ్వరరెడ్డి, సోము చౌడారెడ్డి, కరెడ్ల తిరుపతయ్య, బత్తుల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

ఎస్సీ కాలనీలో మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-దర్శి

మెయిన్ రోడ్‌లోని కాలువలో మురుగు పేరుకు పోరుకు పోవటంతో వీధుల్లోని కాలువలు మురుగు నీరు బయటకుపోక దోమలతో ఇబ్బంది పడుతున్నామని రాజంపల్లి ఎస్సీ కాలనీ ప్రజలు సిపిఎం నాయకుల ద్రుష్టికి తీసుకొచ్చారు. సిపిఎం ప్రజాచైతన్య యాత్రల్లో భాగంగా రాజంపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో సిపిఎం బృందం పర్యటించి సమస్యలు పరిశీలించారు. మెయిన్ రోడ్డుపై ఉన్న మీరుగు కాలవను పెత్తందారులు ఆక్రమించి షాపులు ఏర్పాటు చేయటంతో కాలువ శుభ్రం చేయటానికి ఆటంకంగా ఉందని కాలనీవాసులు తెలిపారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని మెయిన్ డ్రైన్ క్లీనింగ్ చేయించి మురుగు కాలువలు, నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఎండాకాలం నీటి సమస్య తీవ్రంగా ఉందని డీప్ బోర్లు వేసి టాంక్‌లు కట్టించి కొళాయిలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కొత్తపల్లి ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు లేకపోవటంతో ఇంటి ముందే గుంతల్లో మురుగునీరు నిలువ ఉండి దోమలతో బాధపడుతున్నామని రాచపూడి యోహాను, మహిళలు చెప్పారు. గ్రామసర్పంచ్, పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని మురుగు కాలువలు ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉప్పు నారాయణ, కెవి పిచ్చయ్య, వంగేవరపు దేవయ్య పాల్గొన్నారు.

దొనకొండ : మండలంలోని పెద్దగుడిపాడు గ్రామస్తులు గత 20 రోజులుగా సాగర్ జలాలు సరఫరా కాక తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సిపిఎం ప్రజాచైతన్య యాత్ర ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రజల దాహర్తి పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య అధికారులను డిమాండ్ చేశారు. గ్రామంలో సీపీఎం ప్రజాచైతన్య యాత్ర సోమవారం పర్యటించింది. సాగర్ నీళ్ల రాకపోవడంతో మినరల్ వాటర్ కొనుగోలు చేసుకుంటేనే దాహర్తి తీరుతుందని గ్రామస్థులు పేర్కొన్నారు. కానీ కాళ్లు, కీళ్లు, నడుముల నొప్పులు రావటంతో అనారోగ్యాలకు గురవుతున్నామని పలువురు వాపోయారు. గ్రామంలో గతంలో నిర్మించిన జీఎల్ఆర్ ట్యాంకు పైకప్పు కూలి ఏళ్లు గడుస్తున్నా దాని నిర్మాణం గూర్చి పట్టించుకున్న నాథుడేలేడని అన్నారు. ట్యాంకు ప్రక్కన ఏర్పాటు చేసిన కొళాయిలో తాము పొలం పనులకు వెళ్లిన సమయంలో నీటి సరఫరా జరుగుతుండటంతో ప్రజలకు సాగర్ నీళ్ల అందటం లేదన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు పెద్దగుడిపాడు గ్రామంలో మంచినీళ్ల కోసం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్ష్యంగా చూసి ట్యాంకు నిర్మాణం చేపట్టి ట్యాంకు చుట్టూ కొళాయిల ఏర్పాటు చేపట్టి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళనలు ఉధృతంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కుందుర్తి చిన్న నర్సింహులు, మేళం సంతోష్‌కుమార్, పెద్దగుడిపాడు గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దగుడిపాడు ట్యాంకు పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఒంగోలు శ్రీ హర్షిణి డిగ్రీ, పీజీ కళాశాల్లో ఈనెల 19న నిర్వహిస్తున్న సంకల్ప్, మెగా జాబ్ మేళాను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50కుపైగా బహుళ జాతీయ కంపెనీలతో సంకల్ప్, మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారని తెలిపారు. 10వ తరగతి నుంచి పీజీ వరకు చదివిన 18 నుంచి 30ఏళ్ల మధ్య వయసున్న నిరుద్యోగ యువతీ, యువకులు హాజరై ఉద్యోగాలు పొందాలని కోరారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జింకా రవిజేత మాట్లాడుతూ జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నెలకు జీతం రూ.12వేల నుంచి రూ.35వేల వరకు ఇస్తారన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా వెబ్‌సైట్ లింక్‌లో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సహాయ నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం శ్రీను, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్‌కె బాషా, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది ఈ శ్రీనివాసాచారి, ఎన్ ప్రణీత పాల్గొన్నారు.

జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

ఆదరణ పథకం అమలుపై అవగాహన

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఆదరణ3 పథకం క్రింద వివిధ వృత్తి దారులకు అధునాతన మైన, మేలురకపు యూనిట్లు అందించే లక్ష్యంగా కృషి చేయాలని బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం వెంకటేశ్వరరావు సూచించారు. కలెక్టరేట్ కార్యాలయంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రమేష్, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు, వివిధ వత్తులకు చెందిన నాయకులు, నిపుణులతో పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆదరణ పథకం కింద 16 రకాలైన పనిముట్లను పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీ కనుగుణంగా జిల్లాలో ఆయా వత్తిదారులకు 143 రకాల యూనిట్లను వినియోగిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ యూనిట్లు పంపిణీకి ప్రభుత్వాన్ని అనుమతి కోరగా ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించినట్లు పేర్కొన్నారు. వీటిలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగంలో 14 రకాల యూనిట్లు, ట్రాన్స్‌పోర్ట్ రంగానికి 4, పరిశ్రమలు, పరిశ్రమ అనుబంధ రంగానికి 29, వివిధ సర్వీస్ సెక్టార్లకు 36, వివిధ వ్యాపారాలకు 60 మొత్తంగా 143 రకాల యూనిట్ల అవసరమవుతాయని గుర్తించినట్లు వివరించారు. రూ.10 లక్షలు నుంచి గరిష్టంగా రూ.50 లక్షల వరకు యూనిట్ విలువ రూపొందించినట్లు పేర్కొన్నారు. ఆయా వృత్తుల వారికి ఏ పనిముట్లు అవసరమో అధికారుల ద్వారా క్షేత్ర స్థాయిలో గుర్తించి లబ్ధిదారులకు అవసరమైన పనిముట్లు అందించేందుకు బ్యాంకర్లు, అధికారులు, వివిధ వత్తులకు చెందిన నాయకత్వం సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలు కనుగుణంగా లబ్ధిదారుల ఎంపిక చేయాలని సూచన చేశారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మండలాలుకు కేటాయించిన బ్యాంకు మేనేజర్లతో లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు.

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకట మురళి

నాటు సారా నిర్మూలనకే నవోదయం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

నాటు సారా నిర్మూలన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన నవోదయం 2.0 కార్యక్రమం కార్యాచరణలో భాగంగా కలెక్టర్ జె వెంకట మురళి సోమవారం గోడపత్రికలను ఆవిష్కరించారు. జిల్లాలో నాటుసారా నిర్మూలన కోసం తగిన కృషి చేయాలని సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి జి దేవదత్తు , అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి వెంకటేశ్వర్లు, బాపట్ల ఎక్సైజ్ స్టేషన్ సిఐ పి గీతిక పాల్గొన్నారు.

మీటర్ రీడర్ల సమస్యలపై దశలవారీ ఆందోళన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలపై దశలవారీ ఆందోళన చేపట్టనున్నట్లు ఎఐటియుసి నాయకులు ప్రకటించారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె సిద్దయ్య అధ్యక్షతన సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా సహాయ కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో అద్దంకి డివిజన్ కార్యదర్శి శివప్రసాద్, మధుకుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఇఒ కాకర్ల రఘురామయ్య

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

ప్రజాశక్తి-దర్శి

దర్శిలోని 12 కేంద్రాలలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఇఒ కాకర్ల రఘురామయ్య తెలిపారు. 1662 మందికి గాను 12 మంది మాత్రమే హాజరు కాలేదన్నారు. అందులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో 168, సెయింట్ జేవియర్స్‌లో 96, పిఆర్‌కెఆర్ గౌతమి 168, గర్ల్స్ హైస్కూల్ 96, అంబేద్కర్ గురుకుల పాఠశాల్లో 96, గౌతమి బిఈడి కాలేజ్ 168, ఏపీ మోడల్ స్కూల్ 182, సంస్కృతి 144, కేజీజీ 168, చైతన్య 120, నారాయణ 100, భాష్యం 100 మంది రెగ్యులర్ పరీక్షలు రాసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లోనే సెయింట్ జేవియర్స్ 72 మంది, గర్ల్స్ హైస్కూల్లో 72, ఏపీ మోడల్‌లో 72, కేజీజీలు 114, చైతన్యలో 72 మంది విద్యార్థులు ప్రైవేట్‌గా పరీక్షలు రాసినట్లు తెలిపారు. తెలుగు, హిందీ పరీక్ష జరిగినట్లు తెలిపారు.

సిఎస్ పురం రూరల్ : 10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. స్థానిక జడ్పీహెచ్‌ఎస్, రత్నం జూనియర్ కాలేజీలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలోని ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, రెండు ప్రైవేటు పాఠశాలలకు చెందిన 350 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా స్థానిక జెడ్పిహెచ్‌ఎస్‌లో ముగ్గురు గైర్హాజరైనట్లు పరీక్షల చీఫ్ అధికారి అబ్దుల్ సుభాన్ తెలిపారు. జరుగుమల్లి మండలం పచ్చవ జడ్పి హెచ్ఎస్ హెచ్ఎం వెంకటేశ్వర్లు ఫ్లయింగ్ స్క్వాడ్‌గా పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

కురిచేడు : మండలంలో సోమవారం నుండి ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 578 విద్యార్థినీ, విద్యార్థులకు గాను నలుగురు గైర్హాజరు కాగా 574 మంది పరీక్షలు రాశారు. అందులో వైఆర్ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 238 మంది పరీక్షలు రాయగా అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 218 మంది విద్యార్థులు, బాలికల ఉన్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు ప్రశాంతికి వినతి పత్రం అందజేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం మార్టూరు శాఖ అధ్యక్ష కార్యదర్శులు షేక్ కమాలుద్దీన్, ఎంఎస్.చిట్టిబాబు, కరణం లక్ష్మయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మార్టూరు యూనిట్ అధ్యక్షుడు షేక్ కమలుద్దీన్ మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగులకు 2023 జులై నుంచి కొత్త పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు చేయటానికి గత ప్రభుత్వ హయాంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వమైనా పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు చేసి ఐఆర్ (ఇంటీరియం రిలీఫ్)ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. . ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

అద్దంకి : విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అద్దంకి యూనిట్ (బాపట్ల జిల్లాశాఖ-2) అధ్యక్షుడు షేక్ మస్తాన్, ప్రధాన కార్యదర్శి తేలప్రోలు కష్ణయ్య, కోశాధికారి మారం కోటేశ్వరరావు, సహాయ అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా

మార్టూరులో వినతి పత్రం అందజేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

యూనియన్ నాయకులు పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. . ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు: విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వెంకట మురళికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం-2 జిల్లా అధ్యక్షుడు రావుల బాపయ్య, కార్యదర్శి కమలేశ్వరరావు మాట్లాడుతూ 12వ పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలన్నారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

అదేవిధంగా విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు రాధాకష్ణమూర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారులు ఎర్రం కష్ణమూర్తి, తుమాటి ఆంజనేయులు, వై.గోపాల్ రావు, ఎలమంద, సుబ్బయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాపట్ల: విశ్రాంత ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు చెల్లించాలని గ్రీవెన్స్‌లో తహశీల్దారుకు, జిల్లా కలెక్టరుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ పెండింగ్ డిఎ బకాయిలు చెల్లించాలని చెల్లించాలన్నారు. పిఆర్‌సి కమీషన్ వేయాలన్నారు. విశ్రాంత ఉద్యోగులకు అడిషనల్ క్వాంటమ్, 70 ఏళ్ళ నిండిన వారికి 10 శాతం, 75 సంవత్సరాల వారికి 15 శాతం,80 సంవత్సరాల వారికి 20 శాతంగా నిర్ణయించాలన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ కార్డులతో ఉచిత వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి వైవి.నరసింహారావు, పివి.ప్రసాద్, సుబ్బారావు, రామకష్ణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోడూరి ఏకాంబరేశ్వర బాబు, ప్రధాన కార్యదర్శి ఎన్. సిద్ధయ్య, కోశాధికారి ఎంవి. బ్రహ్మం, చీరాల ప్రాంత విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న వైద్యసిబ్బంది

వైద్యసిబ్బంది నిరసన

ప్రజాశక్తి-బాపట్ల

యద్దనపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జాగర్లమూడి విలేజ్ హెల్త్ క్లినిక్‌లో కమ్యూనిటీ హెల్త్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న సరోజినిని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆయన వేధింపుల నుంచి విముక్తి కల్పించాలని కోరుతూ యద్దనపూడి పిహెచ్‌సి వైద్యారోగ్య సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ అసోసియేషన్ సంఘం నాయకులు మాట్లాడుతూ యద్దనపూడి పిహెచ్‌సి ఆరోగ్య అధికారి సరోజినీపై నిరాధార మైన ఆరోపణలతో ఆర్‌డికి సరెండర్ చేశారన్నారు. ఈవిషయపై సరోజినీ ఆర్‌డిని ఆశ్రయించినట్లు తెలిపారు. ఎలాంటి బదిలీలు లేవని యథా స్థానంలోనే విధులు నిర్వహించాలని ఆర్‌డి చెప్పినట్లు వారు తెలిపారు. దీంతో సరోజినీ విలేజ్ హెల్త్ క్లినిక్‌కు వెళ్లగా వైద్యాధికారి హర్ష ఆమెకు పోస్టింగ్ ఇవ్వకుండా అగౌరవంగా మాట్లాడుతూ హేళన చేస్తూ మానసికంగా వేధింపులకు గురి చేసినట్లు తెలిపారు.బాలింతైన సరోజినీ పై ఏమాత్రం కనికరం లేకుండా ఆర్థికంగా మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. సరోజినీని ఇబ్బందులకు గురిచేస్తున్న వైద్యాధికారి హర్షపై శాశ్వతమైన చర్యలు తీసుకొని సరోజినికి అక్కడే విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అసోసియేషన్ నాయకులు పులి ప్రేమ్ కుమార్, మౌనిక రెడ్డి, షైనీ మేఘన, సుగుణ కుమార్, ప్రమోద్, అనుదీప్, సుజీవని రాణి, ప్రవీణ్, రమ్య పాల్గొన్నారు.

అర్జీలను పరిష్కరించాలి : ఆర్‌డిఓ

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని ఆర్‌డిఓ రామలక్ష్మి తెలిపారు. ఆర్‌డిఓ కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ వివిధ ప్రాంతాలను నుంచి అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం తొమ్మిది అర్జీలు వచ్చినట్లు ఆర్‌డిఓ రామలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పసుపు రైతులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి - కొల్లూరు

దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు ఏప్రిల్ మొదటి వారంలోనైనా పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎపి పసుపు రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకరరావు డిమాండ్ చేశారు రైతు సంఘం, పసుపు రైతుల సంఘం నాయకులు సబ్ కలెక్టర్ సంజన సింహాను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ గత ఏడాది జనవరి 19 న శుభం మహేశ్వర కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్ని ప్రమాదం లో పసుపు రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. రైతు సంఘం పోరాటం ఫలితంగా రైతులకు కింటాకు రూ. 7,000 రూ చొప్పున పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం ఒప్పుకుందని తెలిపారు. 296 మంది పసుపు రైతులకు రూ. 15 కోట్లు బీమా మంజూరైందని, మరో 173 మంది రైతులకు ట్రేడర్లు ప్రగతిపై త్వరలో క్లారిటీ రానున్నట్లు సబ్ కలెక్టర్ చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. బాపట్ల జిల్లా రైతు సంఘం నాయకులు వేములపల్లి వెంకట రామయ్య మాట్లాడుతూ ప్రభుత్వంతో చర్చలు జరిగినప్పుడు కింటాకు రూ.7,000 ధర అంగీకారం కాకపోయినా సమస్య త్వరగా పరిష్కారం అవుతుందనే ధోరణిలో ఒప్పుకున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పసుపు రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు

నేతన్నలకు ద్రోహం చేసిన చంద్రబాబు

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ

ప్రజాశక్తి- బాపట్ల

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతన్నకు ద్రోహం చేశారని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ తెలిపారు. పుచ్చులపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో చేనేత కార్మిక సంఘం కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేనేతలను ఉద్ధరిస్తామని, నేతన్నల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడ్జెట్ కేటాయింపుల్లో చేనేతలకు మొండి చేయి చూపారని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేనేతను ఉద్ధరిస్తామని చెప్పారన్నారు. బడ్జెట్ లో రూ.2వేల కోట్లు ఇస్తామని చెప్పి ఇప్పుడు కేవలం రూ.175 కోట్లు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. అందులో షాపింగ్ మాల్ కి రూ.80 కోట్ల ప్రకటించినట్లు తెలిపారు. చేనేత సహకార సంఘాలు ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దె హేమ సుందర రావు, జిల్లా ఉపాధ్యక్షుడు దీపాల సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు గొట్టిముక్కల మురళి, చేతివృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బి. కొండయ్య పాల్గొన్నారు.

చేనేతల అర్ధనగ్న ప్రదర్శన

భట్టిప్రోలు: రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించి చేనేత రంగానికి రూ.2 వేల కోట్లు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో చేనేత రంగానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక రథం సెంటర్ వద్ద నున్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. తొలుత సీనియర్ చేనేత కార్మికుడు కె. పార్థసారథి మహాత్మా గాంధీ విగ్రహానికి చిలపల దండ వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రైలు పేట చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు బట్టు సుబ్బారావు, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొడాలి రామకోటేశ్వరరావు, చేనేత కార్మికులు కె. వీరమోహన్‌రావు, తాడివర్తి సత్యనారాయణ, కారంపూడి కోటేశ్వరరావు, ఎన్. కష్ణ, దీపాల సాంబశివరావు, టి.రామ సుబ్బారావు, ఏపీ చేనేత కార్మిక సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షుడు బండారు దేవి వరప్రసాద్, ఎఐటియుసి నాయకులు బండారు శ్రీనివాసరావు, ఉఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు వి. శ్రీనివాసరావు, ఒబులశెట్టి రమేష్ పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి- చీరాల : ఆడపిల్లలకి ఆత్మ రక్షణ తైక్వాండో ఎంతగానో దోహదపడుతుందని మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ తెలిపారు. ఉమెన్స్ లీగ్ జూనియర్ మరియు సీనియర్ తైక్వాండో పోటీలు ఈ నెల 16న తెనాలి లోని ఎన్‌టిఆర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ జిల్లా నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అదేవిధంగా చీరాల ప్రాంతానికి చెందిన 20 మంది విద్యార్థులు పాల్గొని 13 పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులు జూన్‌లో నిర్వహిస్తున్న సౌత్ జోన్ తైక్వాండో నేషనల్ మీట్‌లో పాల్గొంటారు. పోటీలను ప్రకాశం జిల్లా సెక్రెటరీ ఎస్‌కె.అబ్దుల్ సలాం, మరియు కష్ణ గుంటూరు జిల్లాల సెక్రెటరీల ఆధ్వర్యంలో నిర్వహించారు. సీనియర్ కేటగిరిలో వినీత, శివ నాగ సాయి ప్రియ, భాను రేఖ గోల్డ్ మెడల్ సాధించారు. యామిని సిల్వర్ సాధించింది. సిరి చందన బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు . జూనియర్ వెయిట్ కేటగిరిలో మేరీ స్టెల్లా గోల్డ్ మెడల్, లక్ష్మీ ప్రియ సిల్వర్ మెడల్ సాధించారు. చంద్రిక బ్రాంజ్ మెడల్, యామిని తేజస్వి, సిహెచ్. పూజిత సిల్వర్ మెడల్స్ సాధించారు. నజీరా, సుమశ్రీ బ్రాంజ్ మెడల్ సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ మంగళవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు సలావుద్దీన్, వెంకటప్రసాద్, ప్రశాంత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి

ప్రజాశక్తి- బాపట్ల : ఎన్‌టిఆర్ వైద్య సేవా పథకంలో 17 ఏళ్లుగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి మినిమం స్కేల్, కేడర్, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఏపీ ఆరోగ్య మిత్ర కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు బడుగు రాజు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని అనేక సార్లు అధికారులకు చాలాసార్లు వినతి పత్రాలు అందజేసిన ప్రయోజనం లేదని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నెల 10, 17, 24 తేదీల్లో శాంతియుతంగా దశలవారి నిరసనలు తెలియజేయాలని కార్యాచరణను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఆరోగ్యశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఆమోదం

ప్రజాశక్తి -రేపల్లె: రేపల్లె పట్టణంలో రూ.1.87 కోట్లతో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ తెలిపారు. రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ కట్టా మంగ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. 31 మంది కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులతో కలిపి సభ్యులు ఉండగా కేవలం ముగ్గురు మహిళా కౌన్సిలర్లు ఇద్దరు వైస్ చైర్మన్ తో ఐదుగురు మాత్రమే కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు మిగిలిన 26 మంది, కోఆప్షన్ కౌన్సిల్ సభ్యులు గైర్హాజరయ్యారు సమావేశం 11 గంటలకు ప్రారంభం కావలసి ఉండగా 12 గంటలకు ప్రారంభమై 15 నిమిషాలలోనే 65 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా సమావేశంలో ఆమోదించారు. వేసవి దప్పార్తి ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ, మంచినీరు అందించేందుకు రూ.10,27,000 ఖర్చు చేయాలని తీర్మానించారు. మురుగు కాలువలలో సిల్ట్ తొలగించ చేందుకు రూ.13 లక్షలు, తాగునీరు సమస్య తల ఎత్తకుండా అవసరమైన వార్డుల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా రూ. 14.30 లక్షలు, పలు వార్డుల్లో సిసిరోడ్లు, డ్రైనేజీలు నిర్మాణానికి రూ.82 లక్షలు, మురుగు నీటి పారుదల వ్యవస్థ మెరుగుపరిచేందుకు రూ.19.32 లక్షలు, వీధులలో బ్లీచింగ్ చల్లేందుకురూ. 11.50 లక్షలు ఖర్చు చేసేందుకు కౌన్సిల్ సభ్యులు సమావేశంలో ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ విశ్వనాథ గుప్త, కమిషనర్ సాంబశివరావు, మేనేజర్ శివప్రసాద్, డిఇఇ మధుసూదన్ రావు, ఎఇలు రోహిణి, జాన్ శామ్యూల్ , ఆర్ఓ రత్నాంజలి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంగ

బాపట్ల కలెక్టరేట్‌లో అర్జీదారులకు భోజనం వడ్డిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

అన్నదాతా..సుఖీభవ..

సమస్యలతో సతమతమయ్యే ప్రజలు పరిష్కారం కోసం కలెక్టర్, ఉన్నతాధికారులను కలిసేందుకు జిల్లా కేంద్రంలోని 'మీ కోసం' కార్యక్రమానికి ప్రతి సోమవారం వస్తుంటారు. ఎంతో దూరం వ్యయప్రయాసలకోర్చి వస్తున్న అర్జీదారుల పట్ల ప్రకాశం, బాపట్ల కలెక్టర్లు తమీమ్‌అన్సారియా, వెంకటమురళి మానవతాదృక్పథంతో వ్యవహరించారు. అర్జీదారుల కళ్లలో బాధనే కాదు..కడుపులో ఆకలిని కూడా గమనించారు. కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన వారు అసంతృప్తితోనే కాదు..ఆకలితో కూడా వెళ్లకూడదని భావించారు. అర్జీదారులకు మధ్యాహ్నం ఉచితంగా భోజనం పెట్టి.. పంపించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్లు తమ స్వహస్తాలతో సోమవారం ప్రారంభించారు. తమ పట్ల చూపించిన ఆదరణ పట్ల అర్జీదారులు కలెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా, ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు కలెక్టరేట్‌లో అర్జీదారులకు భోజనం వడ్డిస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ఫీజుల బకాయిలు పెట్టింది వైసిపినే..

మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

ఐదేళ్ల అధికారంలో ఉన్న వైసిపినే విద్యార్థుల ఫీజులు బకాయిలు పెట్టి.. వైసీపీ నేతలే ధర్నాలు చేసే విచిత్ర పరిస్థితి రాష్ట్రంలో ఉందని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి శాసనమండలిలో అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు అనుబంధ విద్యా సంస్థల్లో విద్యార్థులు అందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పిస్తామని స్వామి శాసనసభలో తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం వాలంటీర్లు ఎవరూ పనిచేయట్లేదని చెప్పారు. 2023 ఆగస్టు వరకే కొనసాగిస్తూ గత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. మేం వచ్చాక వాలంటీర్లు విధుల్లో ఉండి ఉంటే క్రమబద్ధీకరించేవాళ్లమన్నారు.

మాట్లాడుతున్న మంత్రి స్వామి

డిఎంహెచ్‌వోతో మాట్లాడుతున్న నేతలు

డిఎంహెచ్‌వోకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సచివాలయ హెల్త్ సెక్రటరీలు 212 మందికి పి.హెచ్.సిలలో గల ఉప కేంద్రాలకు ఎంపిహెచ్‌ఎ (ఎఫ్) గా ప్రమోషన్స్ ఇచ్చిన జిల్లా డిఎంహెచ్‌ఓ, ఏఓ, మరియు సూపరింటెండెంట్‌లకు యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ప్రకాశం జిల్లా కమిటీ కతజ్ఞతలు తెలిపింది. సోమవారం నాడు అసోసియేషన్ నాయకులు డిఎంహెచ్‌ఓ డాక్టర్ కె.వెంకటేశ్వర్లును కలిసి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.శ్రీధర్ బాబు, సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుభాషిణి, యునైటెడ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రకాశం జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు కాలం సుబ్బారావు పాల్గొన్నారు.

సర్వేలను వేగవంతం చేయాలి..

కలెక్టర్ వెంకటమురళి ఆదేశం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గ్రామ సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలను వేగవంతం చేయాలని ఎంపీడీఓలను కలెక్టర్ జె వెంకటమురళి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నుండి అన్ని మండల ఎంపీడీఓలతో వీక్షణ సమావేశం నిర్వహించారు. గ్రామ సచివాలయాల ద్వారా నిర్వహించే పలు సర్వేలపై ఎంపీడీఓలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. సర్వేలను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, అంకితభావంతో పూర్తిచేసే విధంగా సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని అన్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో ఉన్నా కూడా ఆధార్ చేయించకపోవడం గల కారణాలపై ఆయన ఆరా తీశారు. వెనువెంటనే ఆధార్ నమోదుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓలను ఆయన ఆదేశించారు. పాఠశాలల తనిఖీల సర్వేలో ఎక్కువ మండలాలు తనిఖీ చేయుటలో వెనుకబడి ఉన్నాయని, ఆ సర్వేను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో ఐ వి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై ఎంపిడిఓలకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. పింఛన్ పంపిణీలో ఐవీఆర్‌ఎస్ ద్వారా 1,125 మంది లబ్ధిదారుల నుండి ప్రతికూలంగా ప్రజాభిప్రాయం వచ్చిందని పేర్కొన్నారు. సచివాలయ సిబ్బందికి ఏప్రిల్ మాసం నుంచి జీతభత్యాలు బయోమెట్రిక్ హాజరు ఆధారంగా చెల్లించబడతాయని తెలిపారు.

జిల్లాలో ఉన్న విభిన్న ప్రతిభావంతులకు కావలసిన ఉపకరణాలపై సర్వే చేయాలని ఎంపీడీవోలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ సిబ్బందిని ఇంటింటికి పంపి సర్వే చేయాలని తెలిపారు. ఈ సర్వే ను సోమవారం మొదలుపెట్టి శుక్రవారం నాటికి పూర్తి చేసి నివేదిక అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి పద్మ, వికలాంగుల శాఖ ఏడీ అర్చన, బాపట్ల డి.ఎల్.డి.ఓ విజయలక్ష్మి, చీరాల డిఎల్‌డిఓ పద్మావతి, వీక్షణ సమావేశం ద్వారా అన్ని మండలాల ఎంపిడిఓలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

వైవి.సుబ్బారెడ్డికి మాతృవియోగం

పిచ్చమ్మకు నివాళులర్పించిన వైఎస్.విజయమ్మ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

టిటిడి మాజీ ఛైర్మన్, రాజ్యసభ సభ్యులు వైవి. సుబ్బారెడ్డికి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి యర్రం పిచ్చమ్మ (85) సోమవారం మృతిచెందారు. ఒంగోలు లాయర్‌పేటలోని సుబ్బారెడ్డి నివాసంలో ఆమె భౌతికకాయాన్ని ఉంచారు. పిచ్చమ్మ భర్త యర్రం చినపోలిరెడ్డి గతంలోనే మృతి చెందారు. వీరికి నలుగురు సంతానం. కుమారులు ఎంపీ వైవి.సుబ్బారెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన్ వైవి.భద్రారెడ్డి, వైవి.హనుమారెడ్డి కాగా కుమార్తె శచీదేవి. పిచ్చమ్మ భౌతికకాయానికి మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు వైఎస్ రాజశేఖరరెడ్డి సతీమణి వైయస్.విజయమ్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన సతీమణి శచీదేవి, మాజీ మంత్రులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, అంబటి రాంబాబు, ఆదిమూలపు సురేష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యేలు కుందురు నాగార్జునరెడ్డి, టీజేఆర్ సుధాకర్ బాబు, అన్నా రాంబాబు, వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ, ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జి చుండూరి రవిబాబు, పీడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, సిపిఎం ప్రకాశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, ఒంగోలు నగర నాయకులు దామా శ్రీనివాసులు, వైవి.సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డి, పలువురు వైసిపి నాయకులు పాల్గొని నివాళులర్పించారు. మంగళవారం సొంతూరు బాపట్ల జిల్లా, మేదరమెట్లలో అంత్యక్రియలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా కుటుంబసభ్యులు తెలియజేశారు. ఈ అంత్యక్రియల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొననున్నారు.

పిచ్చమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్.విజయమ్మ

పిచ్చమ్మ (ఫైల్)

చిత్తశుద్ధితో పనిచేయండి: కలెక్టర్

38 మందికి నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రకాశం కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా తెలిపారు. కారుణ్య కోటాలో అర్హులైన 38 మందికి సోమవారం గ్రీవెన్స్ హాలు ఆమె నియామక పత్రాలను అందించారు. ప్రభుత్వ సర్వీస్‌లోకి వస్తున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ వత్తిపరమైన నైపుణ్యం పెంచుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో జేసీ ఆర్.గోపాలకష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేసు పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు ప్రారంభం

- 488 మంది విద్యార్థులు గైర్హాజరు
- పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు సాధారణ విద్యార్థులు 29,637 మందికి గాను 29,149 మంది హాజరు కాగా 488 మంది గైర్హాజరయ్యారు. ఒంగోలులో పరీక్షలు జరుగుతున్న కేంద్రాన్ని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పది పరీక్షలను జిల్లా స్థాయి పరిశీలకులు 4 కేంద్రాలను, జిల్లా విద్యాశాఖాధికారి 9 పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఓపెన్ స్కూలు పరీక్షలలో భాగంగా హిందీ పరీక్షకు 19 మంది విద్యార్థులను కేటాయించగా 9 మంది హాజరు కాగా 10 మంది గైర్హాజరయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ 10 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశాయి.

ఒంగోలులో కలెక్టర్ పరిశీలన

ఒంగోలు రామ్ నగర్‌లోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు.

వికలాంగ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లాలో రెగ్యులర్‌గా చదువుతున్న 23 మంది వికలాంగ (ఐటిఐ, ప్రొఫెషనల్ కోర్సెస్, డిగ్రీ, పి.జి, ఆపై) విద్యార్థులకు ప్రకాశం కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ల్యాప్‌ట్యాప్‌లను అందజేశారు. జిల్లాలోని 14 మంది వికలాంగులకు కత్రిమ కాళ్లను సోమవారం గ్రీవెన్స్ హాలులో అందజేశారు. పంపిణీ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, జిల్లా వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్‌లు అందజేస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా



రాష్ట్రపతి విందులో ఎంపీ మాగుంట

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఏర్పాటు చేసిన అల్పాహార విందులో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

- ప్రజాశక్తి, ఒంగోలు కలెక్టరేట్